# సదా అలంకారి స్వరూపంలో స్థితులై ఉండవారే స్వయం యొక్క మరియు బాబా యొక్క సాక్షాత్కారం చేయించగలరు.....2-2-77

సదా అలంకారి, నిరహంకారి, నిరాకారి స్థితిలో స్థితులై విశ్వానికి వెలుగునిచ్చే దీపాలతో బాబా మాట్లాడుతున్నారు -

బాప్‌దాదా స్నేహి పిల్లల ఆత్మిక స్నేహం యొక్క సభలోకి వచ్చారు. ఈవిధమైన స్నేహం యొక్క సభ మొత్తం కల్పంలో సంగమయుగంలోనే ఉంటుంది ఇక ఏ యుగంలో ఆత్మిక తండ్రి మరియు స్నేహి పిల్లల సభ ఉండదు. ఈ సభలో స్వయాన్ని పదమాపద భాగ్యశాలి ఆత్మగా భావిస్తున్నారా? స్వయం సర్వశక్తివంతుడైన బాబా పిల్లల యొక్క ఈ శ్రేష్ట భాగ్యాన్ని వర్ణన చేస్తున్నారు. ఇటువంటి భాగ్యశాలి పిల్లలను చూసి బాబా సంతోషిస్తున్నారు.ఈ భాగ్యం ఏమి ఉంటుందో ఆలోచించారా? బాగ్యాన్ని స్మరణ చేస్తూ బాబా స్మరణ చేసే మణులుగా అవుతున్నారు. ఎంత ఉన్నతమైన భాగ్యం అంటే ఈ కలియుగ అంతిమంలో మిమ్మల్ని స్మరణ చేసే భక్తులు స్వయాన్ని భాగ్యశాలిగా అనుభవం చేసుకుంటున్నారు. ఇటువంటి శ్రేష్టభాగ్యం యొక్క బిందువు కోసం కూడా అందరు తపిస్తున్నారు. ఎంత భాగ్యశాలి ఆత్మలంటే మీ పేరుతోనే తమ జీవితాన్ని సఫలంగా భావిస్తున్నారు. ఇది ఎంత ఉన్నతమైన భాగ్యమో ఆలోచించండి! సదా స్వయాన్ని ఇంత భాగ్యశాలి ఆత్మగా భావిస్తున్నారా? ఇది ఎంత ఉన్నతమైన భాగ్యమో ఆలోచించండి!

ఉన్నతోన్నతమైనది బ్రాహ్మణకులం, మీరు అటువంటి బ్రాహ్మణకులం యొక్క దీపాలు.కుల దీపాలు అంటే సదా స్వయం స్మృతి అనే జ్యోతితో బ్రాహ్మణకులం యొక్క పేరు వెలుగులోకి తీసుకువస్తూ ఉండాలి.ఇలా స్వయాన్ని కుల దీపంగా భావిస్తున్నారా? సదా స్మృతి అనే జ్యోతి వెలిగి ఉందా? ఆరిపోవటంలేదు కదా? అఖండజ్యోతి అంటే ఎప్పుడు ఆరిపోకూడదు. మీ జడచిత్రాల ముందు కూడా అఖండజ్యుతి వెలిగిస్తారు. అది చైతన్య అఖండజ్యోతికి స్మృతిచిహ్నం. చైతన్య దీపం ఆరిపోతుందా? ఆరిపోయే దీపం బావుంటుందా? కనుక స్వయం స్మృతి యొక్క జ్యోతి ఆరిపోతూ ఉంటే ఎలా ఉంటుంది? అని పరిశీలించుకోండి. అది అఖండజ్యోతి అవుతుందా? జ్యోతికి గుర్తు - సదా స్మృతి స్వరూపంగా మరియు సమర్ధ స్వరూపంగా ఉంటుంది. స్మృతి మరియు సమర్ధత(శక్తికి) కు సంబంధం ఉంది. ఎవరైనా మేము బాబాకి పిల్లలం అని స్మృతి ఉంటుంది కానీ శక్తి ఉండటం లేదు అంటే ఇది జరుగదు.ఎందుకంటే ఎప్పుడైతే నేను మాస్టర్ సర్వశక్తివంతుడిని అని స్మృతి ఉంటుందో మాస్టర్ సర్వశక్తివంతులు అంటే శక్తి స్వరూపులు. సమర్ధత అంటే శక్తి మరి ఇది ఎందుకు మాయం అయిపోతుంది? కారణం ఏమిటి? ఒక మాట యొక్క పొరపాటు చేస్తున్నారు. ఏ పొరపాటు చేస్తున్నారు? బాబా సాకారి నుండి అలంకారి అవ్వండి అని చెప్తున్నారు కానీ ఏమి అవుతున్నారు? అలంకారికి బదులు దేహ అహంకారిగా అవుతున్నారు. బుద్ధి యొక్క అహంకారిగా, పేరు, గౌరవం యొక్క అహంకారిగా అవుతున్నారు. సదా ఎదురుగా అలంకారి స్వరూపం యొక్క గుర్తు ఉన్నప్పటికి స్వయం యొక్క అలంకారాలను దారణ చేయటంలేదు. ఎలా అయితే హద్దు యొక్క రాజకుమారీ, రాజకుమారులు సదా స్వయం అలంకరణ యొక్క వ్యక్తిత్వంలో ఉంటారో అలాగే బ్రాహ్మణకులం యొక్క శ్రేష్టాత్మలైన మీరు సదా అలంకారాలతో అలంకరించబడి ఉండాలి. ఈ అలంకారం బ్రాహ్మణజీవితం యొక్క శృంగారం, దేవతా జీవితానిది కాదు. మీ అలంకారం యొక్క శృంగారాన్ని సదా స్థిరంగా ఉంచుకోండి కానీ


Created by Universal Document Converter

ఏమి చేస్తున్నారు, ఒక అలంకారాన్ని పట్టుకుంటే ఇంకొక అలంకారాన్ని వదిలేస్తున్నారు. కొంతమంది మూడు పట్టుకుంటున్నారు, కొంతమంది నాలుగు పట్టుకుంటున్నారు. బాప్‌దాదా కూడా పిల్లల యొక్క ఆటను చూస్తూ ఉంటారు. భుజం అంటే శక్తి, ఈ శక్తి ఆధారంగానే అలంకారిగా అవుతారు. ఆ శక్తుల రూపి భుజాలు చలిస్తూ ఉంటాయి. భుజాలు కదిలిపోతూ ఉంటే స్వయం అలంకారిగా ఎలా అవుతారు? అందువలనే ఎంత ప్రయత్నించినా అలంకారిగా అవ్వాలనుకున్నా అవ్వలేకపోతున్నారు. ఏ ఒక మాట స్మృతి ఉంచుకోవాలి? ఏ రకంగా కూడా అహంకారిగా అవ్వకూడదు కానీ అలంకారిగా అవ్వాలి. సదా అలంకారి స్వరూపంలో స్థితులవ్వని కారణంగా స్వయం యొక్క మరియు బాబా యొక్క సాక్షాత్కారం చేయించలేరు అందువలన మీ శక్తుల రూపి భుజాలను గట్టిగా చేసుకోండి, లేకపోతే కనుక అలంకారాలను ధారణ చేయలేరు. అలంకారాల గురించి తెలుసు కదా? తెలుసు కూడా మరియు వర్ణన కూడా చేస్తున్నారు కానీ ధారణ చేయలేకపోతున్నారు ఎందుకు? బాప్‌దాదా పిల్లల బలహీనతల యొక్క లీలను చూస్తున్నారు. ఎలా అయితే ప్రభు యొక్క లీల అపరం అపారమైనదో అలాగే పిల్లల యొక్క లీల కూడా అపరం అపారమైనది. రోజూ క్రొత్త రంగులు చూపిస్తున్నారు. యాయా రంగులో రంగరించబడి ఉంటున్నారు. స్వదర్శనచక్రధారిగా అవ్వడానికి బదులు వ్యర్థ దర్శనం యొక్క చక్రం త్రిప్పుతున్నారు. ద్వాపరయుగం నుండి వ్యర్థ కథలు చాలా అభిరుచితో వినటం మరియు వినిపించటం అలవాటు కనుక ఆ సంస్కారం ఇప్పుడు కూడా అంశ రూపంలో వస్తుంది అందువలన కమలపుష్ప సమానంగా అంటే కమలపుష్ప అలంకారధారిగా అవ్వటంలేదు. కమలానికి బదులు బలహీనంగా అయిపోతున్నారు. ఇతరులకు మాయాజీత్‌గా అయ్యే సందేశం ఇస్తున్నారు కానీ స్వయం మాయాజీత్‌గా ఉన్నానా లేక లేదా ఇది ఆలోచించటంలేదు. అందువలనే అలంకారిగా అవ్వటంలేదు. అలంకారిగా అవ్వండి కానీ దేహ అహంకారిగా కాదు.

**ఇలా సదా అలంకారిగా, నిరహంకారిగా, నిరాకారి స్థితిలో స్థితులయ్యేవారికి, సదా విజయీ ఆత్మలకు, సదా వెలుగుతూ ఉండే దీపాలకు, విశ్వానికి వెలుగునిచ్చే దీపాలకు, బాప్‌దాదా నయనాల దీపాలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**